# బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభ్యున్నతి



బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలతో మైనార్టీ విభాగం నాయకులు

మహదేవపూర్(కాటారం), నవంబర్ 8 : బీఆ రఎస్‌తోనే మైనార్టీల అభ్యున్నతికి, సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకుడు ఎంఏ ముజీబ్ అన్నారు. కాటారం మండల కేంద్రంతో పాటు మహదేవపూర్ లో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బీఆ ర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నదని వివరించారు. సీఎం కేసీఆర్ మైనార్టీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నార న్నారు. బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌తోనే మైనార్టీ లకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాను న్న ఎలక్షన్‌లో బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మైనారిటిలను కోరారు.కార్య క్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు తహసీన్ , ఇమ్రాన్ ,జునేద్, బీఆర్ ఎస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సాజిద్ అలీ, ఇక్తియాజ్ , బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్ ,సలీం, జుబేర్, సాహెద్, ముబీన్, ముస్లిం మైనారిటి నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**మల్హర్‌లో..**

మల్హర్,నవంబర్ 8: మండలంలోని కొండం పేట, చిన్నతూండ్ల, తాడిచర్ల,కోయ్యూర్ గ్రామం లో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరి స్తూ పుట్ట మధూకర్ కు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో కోండంపెట సర్పం చ్‌లు అడ్డూరి కుమారస్వామి, పులిగంటి మమత నర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ రామారావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,మండ ఎస్సీ సెల్ ఆధ్యక్షుడు బూడిద సదానందం, సింగిల్ విండో డైరెక్టర్ పోట్ల రాజమ్మ రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పులిగంటి రాములు, మిర్యాల దిలీప్‌రావు, టీ మల్లేశ్, తాండ్ర సదానం దం,తాండ్ర మర్క,శ్యామ్,నవీన్ పాల్గొ న్నారు.

## కాళేశ్వరం చెక్ పోస్టు తనిఖీ

కాళేశ్వరం, నవంబర్ 8: మహదేవపూర్ మం డ లం కాళేశ్వరం వద్ద ఉన్న అంతర్ రాష్ట్ర వంతెన వద్ద ఉన్న ఎన్నికల ప్రత్యేక చెక్ పోస్టును కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు. బుధవారం చెక్ పోస్టు వద్దకు వచ్చి రికార్డులు పరిశీలించారు. అలాగే రాష్ట్రం నుంచి మహా రాష్ట్రలోకి, అక్కడి నుంచి తెలంగాణలోకి వస్తున్న వాహనాలను తనిఖీ చేశారు.అనంతరం పోలీసు లతో మాట్లాడుతు 24 గంటలు వాహనాలను తనిఖీ చేయాలని సూచించారు.



చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

# షోటోకాన్ అకాడమీ క్రీడాకారులకు అభినందన



ప్రతిభ చూపిన కరాటే క్రీడాకారులతో హీరో సుమన్, శిక్షకులు

మంథని, నవంబర్ 8: మంథనికి చెందిన షోటోకాన్ అకాడమీ క్రీడాకారులను సినీ హీరో సుమన్ అభినందించారు. హైదరాబాద్‌లో జపాన్ కరాటే అసోసియేషన్, షోటోకాన్ కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో మంథని షోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నుంచి నలుగురు సీనియర్ కరాటే విద్యార్థులు చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు ఆధ్వర్యంలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఆరేళ్లుగా షోటోకాన్ కరాటే, మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతూ బ్లాక్ బెల్ట్ సాధించిన మంథని సాయి కుమార్, మంథని సతీశ్, జనగాం శివకుమార్, జంజర్ల ప్రభుదాస్ గ్రేడింగ్ టెస్టుల్లో అత్యుత్తమ ప్రతిభ చూపారు. హీరో సుమన్ వారికి సర్టిఫికెట్లు అందించారు.



మాట్లాడుతున్న బహుజన సేవా సంఘం నాయకులు

# బీసీ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలి

మంథని, నవంబర్ 8: బీసీ బిడ్డను ఎమ్మె ల్యే గా గెలిపించుకోవాలని బహుజన సేవా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్, బీసీ సంఘాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు పిల్లి శేఖ ర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే క్రమంలో, మంథనిలో బహుజన వాదాన్ని ముందుకు తీసుకు వెళుతున్న బీసీ లీడర్ పుట్ట మధూకర్‌కు తమ మద్దతు తెలుపు తున్నామన్నారు. అత్యధిక శాతం బీసీ జనాభా కలిగి ఉన్న మంథని నియోజకవర్గంలో పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే చట్టసభల్లో బహుజన వాదాన్ని గెలిపించుకోవచ్చాన్నారు. బీసీ వ్యక్తులు ఎక్కడ పోటీ చేసిన తమ మద్దతు వారికి ఉంటుందన్నారు. మంథనిలో పుట్ట మధూకర్ ముఖ్యమంత్రి కేసీఆర్ అవ కాశం కల్పించడంతో వారిని గెలిపించడమే లక్ష్యంగా బీసీ వాదంతో ముందుకు సాగుతు న్నామని చెపారు. బీసీలంతా ఐక్యమై రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర ఎగ్జిక్యూ టివ్ మెంబర్ ప్రసాద్ గౌడ్, బీసీ సంఘం నాయకులు పెద్దపల్లి మధుకర్, శేఖర్, సమ్మ న్న, జక్కుల సతీష్, రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

# జాతీయ అవార్డుకు శివరామకృష్ణ




త్రీడి పేయింటింగ్‌తో శివరామకృష్ణ

రామగిరి, నవంబర్ 8: మంథని జేఎన్ టీయూ యూనివర్శిటీలో ఇంజనీరింగ్ కళాశా లలో కాంట్రాక్ట్ అధ్యాపకుడిగా పని చేస్తున్న సింగారపు శివరామకృష్ణకు ఖండాంతర ఖ్యాతి లభించిన విషయం తెలిసిందే. త్రీడీ పెయిం టింగ్‌లో ఇటీవల అమెరికాలోని డౌన్‌టౌన్‌మి నియాపలిస్ స్ట్రీట్ ఆర్ట్ ఫెస్టివల్‌లో ఆసియా ఖండం నుంచే శివరామకృష్ణ ఒక్కరే ప్రాతి నిధ్యం వహించి దేశానికే ఆదర్శంగా నిలిచాడు. కళాశాలలో మెకానికల్ డిపార్ట్‌మెంట్‌లో అధ్యా పకునిగా పని చేస్తున్న శివరామకృష్ణను న్యూఢి ల్లీకి చెందిన ప్రముఖ భారత్ న్యూస్ సంస్థ జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. డిసెంబర్ 5న న్యూఢిల్లీలో జరిగే జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా అవా ర్డును శివరామకృష్ణకు ప్రదానం చేయను న్నారు. దేశంలోనే అతి తక్కువ మంది ఉన్న త్రిడి రంగంలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న శివరామకృష్ణ విదేశాలలో కూడా ఈ ప్రాంత ఖ్యాతిని చాటుడుతుండటం గర్వంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తోటి అధ్యాపకులు, ఉద్యోగులు ఆయన్ను అభినందించారు.

# బీఆర్ఎస్ వైపు..అన్ని పార్టీల చూపు

- గులాబీ పార్టీలోకి కాంగ్రెస్ నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి

పెద్దపల్లి, నవంబర్8: సర్కారు చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ పథకాలను మెచ్చి అన్ని పార్టీల నాయకులు బీఆర్ఎస్‌వైపు చూస్తున్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో పార్టీలో చేరుతు న్నారు. తాజాగా సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయ కులు, ముదిరాజ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ మర్రి రాజయ్య, పాల డెయిరీ సెక్రటరీ నోముల కమలా కర్‌రెడ్డి, రెడ్డి సంఘం డైరెక్టర్ కే ముత్యంరెడ్డి, రజక సంఘం వైస్ ప్రెసిడెంట్ వనపర్తి శ్రీనివాస్, హమాలీ సంఘం అధ్యక్షుడు గుడికందుల రాజ, మొగిలితో పాటు పలువురు దాసరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీ ఆర్ తొమ్మిదేండ్ల పాలనలో అన్ని వర్గాలకు మేలు చేశారని చెప్పారు. విరివిగా నిధులు తెచ్చి పెద్దపల్లి అభివృద్ధికి కృషి చేసిన తనను మరోసారి ఆశీర్వ దించాలని ప్రజలను కోరారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమ నేని బాలాజీ రావు, మార్కెట్ చైర్మెన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, రైతు సమితి మండల కో –ఆర్డి నేటర్ బోయిని రాజ మల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మెన్ మహిపాల్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొజ్జ సతీశ్ , పెర్క రమేష్, వీర వేణి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

**నేడు దాసరి నామినేషన్**

పెద్దపల్లి నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి నామినే షన్ దాఖలు చేయనున్నారు. కుటుంబ సభ్యులు, నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి గురువారం ఉదయం పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో రిట ర్నింగ్ నామపత్రాలను సమర్పించనున్నారు.



రేగడిమద్దికుంటకు చెందిన కాంగ్రెస్ నాయకుడికి కండువా కప్పుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి